ఇల్లెందు రూరల్ : జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దిండిగాల

బూర్గంపహాడ్ మండలంలో..

కొత్తగూడెం టౌన్‌లో..

పాల్వంచలో..

కొత్తగూడెం సింగరేణిలో...

అశ్వాపురంలో...

అశ్వారావుపేట టౌన్ : జయశంకర్ సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జయశంకర్ సార్‌కు ఘన నివాళి

- సార్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి
- జయంతి వేడుకల్లో వక్తల పిలుపు

తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమస్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా తొలిదశ ఉద్యమజ్యోతిగా పేరు పొందారని, ఉన్నత విలువలు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా జయశంకర్ నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యతను చాటిచెప్పిన ఘనుడు అన్నారు. తెలంగాణ ప్రజల యాస, భాష, సంస్కృతులు, జీవన విధానంపై పూర్తి అవగాహన ఉన్న జయశంకర్ సార్ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన రాసిన పుస్తకాలు దేశంలోని అన్ని ప్రాంతాలతోపాటు దశదిశలా వ్యాపించి అందరిలో స్ఫూర్తి నింపాయన్నారు. జయశంకర్ సర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ ప్రాంతం కోసం అంకితం చేశారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. – నెట్‌వర్క్

అన్నపురెడ్డిపలిలో..

చర్ల : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

బూర్గంపహాడ్‌లో..

మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

సారపాక : జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిని స్టేడియంను సందర్శించిన కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ పాటిల్

పాల్వంచ, ఆగస్టు 6 : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో ఉన్న మినీ స్టేడియంను కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం సందర్శించారు. స్టేడియం నిర్మాణపనుల గురించి పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేడియం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డికి సూచించారు. ఖేలో ఇండియా ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించి కోచ్ కల్యాణ్‌ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఢాకు నాయక్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

ఇల్లెందు రూరల్, ఆగస్టు 6: కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను ఇలెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రజా సమస్యలను కలెక్టర్‌కు వివరించారు.

గంజాయిని నిర్మూలిద్దాం..

గుండాల, ఆగస్టు 6: గంజాయిని నిర్మూలిద్దాం.. యువతను కాపాడుకుందాం.. అని గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో డ్రగ్స్, గంజాయి నివారణపై వారు పోస్టర్లను ఆవిష్కరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్యాం సుందర్, నాగరాజు పాల్గొన్నారు.

గంజాయి నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

దమ్మపేట, ఆగస్టు 6: గంజాయి నివారణకు జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు దమ్మపేట ఎస్ఐ సాయికిశోర్ రెడ్డి తెలిపారు. దమ్మపేట పోలీస్ స్టేషన్లో మంగళవారం కంట్రోల్ రూమ్ సమాచార పోస్టర్లను ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.

కల్యాణలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పినపాక, ఆగస్టు 6 : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం పినపాక రైతువేదికలో 33 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.33.3లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏడీఏ తాతారావు, డీటీ సమ్మయ్య, ఆర్ఐలు బాలకృష్ణ, రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాలి

పినపాక, ఆగస్టు 6: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి ఎల్ భాస్కర్‌నాయక్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన మంగళవారం పినపాక పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పినపాక మెడికల్ ఆఫీసర్ డా.దుర్గాభవాని, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 6: ప్రైవేటు వైద్యశాలల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని అశ్వారావుపేట పీహెచ్‌సీ వైద్యులు డా.రామదాసు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రైవేటు వైద్యశాలలతో పాటు రక్తపరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ఎస్టీ బాలికల ఆశ్రమ వసతిగృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యం అందించారు. వైద్యులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వసతిగృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తెల్లం

బూర్గంపహాడ్, ఆగస్టు 6: భద్రాచలం ఐటీడీఏ ఆవరణలోని ఆరోగ్య కార్యకర్తల స్త్రీ గిరిజన శిక్షణా పాఠశాల, వసతిగృహాలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం పరిశీలించారు. వర్షాలకు భవనంలోకి నీరు వస్తుందని విద్యార్థులు వివరించగా సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట నాయకులు బుడగం శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్‌గౌడ్, కోటేష్, బలుసు నాగసతీష్, భీమవరపు వెంకటరెడ్డి ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పర్ణశాల, ఆగస్టు 6: మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన ఏనిక విజయ్ (29) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయ్ ఆటో నడుపుకుంటూ జీవిస్తుండేవాడు. కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. నాలుగు నెలల క్రితం గొడవ జరగ్గా విజయ్ భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఒంటరిగా మనోవేదన చెందుతూ మద్యానికి బానిసయ్యాడు. సోమవారం భార్య, పిల్లలను చూడడానికి అత్తగారింటికి వెళ్లగా వారి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురై సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు భద్రాచలం ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత

ఇల్లెందు రూరల్, ఆగస్టు 6: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొమరారం, రోంపేడు పీహెచ్‌సీలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. వైద్యులు కవిత, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో భారీ వర్షం..

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 6: అల్పపీడన ప్రభావంతో మంగళవారం పట్టణంలో భారీ వర్షం కురిసింది. అంతర్గత రహదారులు చిత్తడిగా మారాయి. ఇప్పటికే చెరువులు అలుగు పోస్తుండగా వరినాట్లు సైతం పూర్తి దశకు చేరుకున్నాయి.

మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ పర్యటన

పాల్వంచ, ఆగస్టు 6 : స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మున్సిపాలిటీలో జిల్లా అదనపు కలెక్టర్, డీఆర్డీవో విద్యాచందన మంగళవారం పర్యటించారు. మున్సిపల్ కార్యాలయంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ దగ్గర అవగాహన కల్పించారు. ఇందిరానగర్‌కాలనీలో కొన్ని ఇళ్లకు తిరిగి నీటి స్వచ్ఛతను పరిశీలించారు. వరంగల్ రీజినల్ డైరెక్టర్ షాహీద్ మసూద్ మధ్యాహ్నం సమయంలో మున్సిపాలిటీని సందర్శించారు. కమిషనర్ ఢాకు నాయక్, డీఈ స్వరూపరాణి, మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, టీపీవో సత్యనారాయణ, ఎస్సై లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారి విస్తృత పర్యటన

చుంచుపల్లి, ఆగస్టు 6 : మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో విస్తృతంగా పర్యటించారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : డీఎంహెచ్‌వో

కరకగూడెం, ఆగస్టు 6: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులను కలియతిరిగి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి మధు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భూనిర్వాసితుల స్థలాల్లో భూమిపూజ

కొత్తగూడెం అర్బన్/ రామవరం, ఆగస్టు 6 : సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని మాయాబజార్, వనమానగర్, ఎస్ఆర్‌టీ క్వార్టర్స్, గొల్లగూడెంలోని భూ నిర్వాసితులకు కేటాయించిన ఇంటి స్థలాల్లో మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జీఎంలు శాలెంరాజు, జీవీ కోటిరెడ్డి, ఏజీఎం రామకృష్ణ, శ్రీరమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ కోసం స్థల పరిశీలన

రామవరం, ఆగస్టు 6 : సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జేవీఆర్, కిష్టారం ఓసీల్లో విధులు నిర్వహించేందుకు రుద్రంపూర్, గౌతంపూర్ ప్రాంతాల్లో నివసించే సింగరేణి కార్మికులు రుద్రంపూర్ అమరవీరుల ప్రాంగణం వద్ద బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. వర్షాకాలం, వేసవిలో బస్సుల కోసం ఎదురుచూసే వారు సరైన వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఏఐటీయూసీ నాయకులు ఏరియా జీఎంను కలిసి వారి ఇబ్బందులను వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి రుద్రంపూర్ ఉద్యమస్ఫూర్తి ప్రాంగణం పక్కన బస్‌షెల్టర్ నిర్మాణానికి మంగళవారం స్థల పరిశీలన చేశారు. త్వరలో నిర్మాణ పనులను పూర్తి చేస్తామని సివిల్ ఏజీఎం రామకృష్ణ తెలిపారు. ఆయన వెంట ఏఐటీయూసీ నాయకులు గట్టయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

'నాస్'పై ఉపాధ్యాయులకు శిక్షణ

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 6: నేషనల్ ఎయిమ్‌మెంట్ సర్వే(నాస్) పై మండలంలోని ఉపాధ్యాయులకు మంగళవారం ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. అశ్వారావుపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం పీ హరిత స్థానిక బాలురు, బాలికల ఉన్నత పాఠశాల, అచ్చుతాపురం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్స్ కృష్ణార్జున్‌రావు, మధుసుదన్‌రావు, ఎం వెంకటేశ్వరరావు, కృష్ణ శిక్షణ అందించారు.

అర్హులకు ఇండ్లు ఇవ్వాలి

దమ్మపేట, ఆగస్టు 6: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం దమ్మపేట తహసీల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. గొట్టిపూళ్ల శ్రీనివాసరావు, కొలికపోగు ముసలయ్య, దారా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

KLR COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
BCM ROAD, PALONCHA – 507 115, BHADRADRI KOTHAGUDEM (DIST).
(Approved by AICTE, New Delhi, Affiliated to SBTET, Telangana)
Phone: **8096951481 / 9490756760,** E. Mail: klrcetprincipal@gmail.com Website: www.cet.klr.ac.in
Advt. No. KLRT/03/2024 **TG-POLYCET Code: KLRT**
SPOT ADMISSIONS INTO DIPLOMA COURSES – 2024
Spot Admissions for **DIPLOMA** courses will be held in the college on **13.08.2024 from 10:00am.** Applications are invited from eligible candidates for the academic year **2024-25** Under Spot Admission for the following courses. Applications can be had from college during working hours.
COURSES OFFERED
Diploma : CIVIL, CSE, EEE, MECHANICAL, MINING
Eligibility Criteria: The candidates should pass in 10th class with a minimum of 35% aggregated marks with Mathematics subject or its equivalent examination with or without **TGPOLYCET – 2024.** Fees as per Telangana Government norms.
PRINCIPAL

జడ్పీటీసీ శ్రీలతకు సత్కారం

జడ్పీటీసీని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సారపాక, ఆగస్టు 6: బూర్గంపహాడ్ జడ్పీటీసీ పదవీ కాలం పూర్తయిన కామిరెడ్డి శ్రీలతను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపురంలోని తన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావు, నాయకులు తిరుపతి ఏసోబు, తుపాకుల రవికుమార్, బిట్రా సాయిబాబా, చుక్కపల్లి బాలాజీ, ఆంజనేయులు, చెలికాని శివ, టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు వీడ్కోలు

అశ్వాపురం, ఆగస్టు 6: మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ముగియడంతో మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీటీసీ సభ్యులందరినీ ఎంపీడీవో గంటా వరప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఎండీ.షరీఫ్, ఎస్‌కే.ఖదీర్, ఎంపీటీసీలు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

13న మెగా జాబ్ మేళా

బూర్గంపహాడ్, ఆగస్టు 6: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ మంగళవారం తెలిపారు. జాబ్‌మేళాలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్, మోర్, అపోలో ఫార్మసీ, నవత రోడ్‌ట్రాన్స్ ఫోర్ట్, పేటీఎం, వరుణ్ మోటార్స్, జీఎంఆర్ కార్గో, ఎల్ఐసీ ఇండియా, గ్లాండ్ ఫార్మా, కేఎస్ టేకర్స్, స్విగ్గి వంటి 20 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. పూర్తి వివరాలకు 8143840906, 6302608905ను సంప్రదించాలని పీవో కోరారు.

ఆలయ నిర్మాణానికి దాతల విరాళం

అశ్వాపురం, ఆగస్టు 6: మండలంలోని మొండికుంట గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైన ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకొస్తున్నారు. మంగళవారం మొండికుంట ఆడబిడ్డ ముద్దం చంద్రకళ– లచ్చిరెడ్డి దంపతులు గ్రామానికి వచ్చి రూ.2,16,000, కొల్లు లింగారెడ్డి కుమారులు కొల్లు భాస్కరరెడ్డి, కొల్లు చంద్రశేఖర్‌రెడ్డి, కుటుంబసభ్యులు రూ.2,01,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు.

వీధుల్లో చెత్త సేకరణ ప్రతి రోజూ జరగాలి

చండ్రుగొండ, ఆగస్టు 6: వీధుల్లో చెత్త సేకరణ పనులు ప్రతిరోజూ నిర్వహించాలని ఎంపీడీవో అశోక్ పంచాయతీ కార్మికులను ఆదేశించారు. మంగళవారం చండ్రుగొండ పంచాయతీలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్త సేకరణపై సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో మంచినీటి సరఫరా పథకానికి మరమ్మతులు చేయించాలని వార్డెన్ వీరన్నకు ఫోన్లో ఆదేశాలిచ్చారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

చండ్రుగొండ, ఆగస్టు 6: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు విద్యుత్ వినియోదారుల సదస్సు నిర్వహించనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ నరసింహారావు మంగళవారం తెలిపారు. ఈ సదస్సుకు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ వేణుగోపాలచారి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కరకగూడెం, ఆగస్టు 6: మండలంలోని భట్టుపల్లిలోని రైతువేదిక భవనంలో 21మంది లబ్ధిదారులకు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

కసూర్బా విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ

మండల పరిధిలోని భట్టుపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ (కేజీబీవీ) బాలికల విద్యాలయంలో ఎమ్మెల్యే పాయం విద్యార్థినులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.

దరఖాస్తు గడువు పెంపు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 6 : ఇంటింటా ఇన్నోవేటర్ 2024 దరఖాస్తు గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణా స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రకటించింది. ఆవిష్కర్తలు తమ ఎంట్రీలను 10వ తేదీ వరకు పంపాలని తెలిపారు. ఈ ఏడాది 6వ ఎడిషన్ తో ముందుకు వచ్చిన ఇంటింటా ఇన్నోవోటర్ కార్యక్రమం గ్రామీణ తెలంగానాలోఆవిష్కరణ,వ్యవస్థాకతను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. స్థానిక సవాళ్లకు పరిస్కారాలను తీసుకవచ్చే ఉద్దేశంతో తమ ఆలోచలతో సరికొత్త ఆవిష్కరనలను తయారుచేసి ప్రజలను రాష్ట్ర ప్రజలకు పరిచయం చేస్తూ ఆ ఆవిష్కరణలను ఆగష్టు 15న ప్రదర్శించే అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలి

పాల్వంచ రూరల్, ఆగస్టు 6 : ప్రతి ఒక్కరూ ఇంకుడుగుంతలను నిర్మించుకొని సీజనల్ వ్యాధులు, దోమల నివారణకు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి తిరుపతయ్య ప్రజలకు సూచించారు. జిల్లా పరిశ్రమల మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి. తిరుపతయ్య మండల ప్రత్యేకాధికారిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బసవతారక కాలనీ పంచాయతీలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇంకుడుగుంతలను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం రైతుల ప్రదక్షిణలు

చండ్రుగొండ, ఆగస్టు 6: మాకు రుణమాఫీ కాలేదు సార్.. అంటూ ప్రతిరోజూ రైతులు రైతువేదిక చుట్టూ తిరగడం సర్వసాధరణమైంది. మంగళవారం రైతువేదికకు రైతులు వచ్చి మాకు రుణమాఫీ కాలేదని వ్యవసాయ అధికారుల ఎదుట వాపోయారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు చూపించగా ఏఈవోలు విజయ్, సాయిభానులు వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి రైతుకు రుణమాఫీ వచ్చేలా చూడాలని అధికారులను రైతులు వేడుకున్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

టేకులపల్లి, ఆగస్టు 6: షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు షరతులు పెట్టడం సరికాదు అని, రుణామాఫీ పొందిన వారికి రీషెడ్యూల్ చేసి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మురుగు నిల్వలు లేకుండా చూసుకోవాలి

చండ్రుగొండ, ఆగస్టు 6: ఇంటి పరిసరాల్లో మురుగు నిల్వలు ఉండకుండా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ అన్నారు. మంగళవారం రావికంపాడు గ్రామంలో ఫీవర్ సర్వేతో పాటు, ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రపర్వంగా రామయ్య నిత్యకల్యాణం

బూర్గంపహాడ్, ఆగస్టు 6: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి నిత్యకల్యాణ వేడుక మంగళవారం నేత్రపర్వంగా సాగింది. అర్చకులు తెల్లవారుజామున గర్భగుడిలో స్వామివారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణ ఘట్టాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ

బూర్గంపహాడ్, ఆగస్టు 6: భద్రాచలంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో దారా బాలాజీరావు అధ్యక్షతన విద్యార్థుల సౌకర్యార్థం మంగళవారం సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేశారు. వరలక్ష్మి, విద్యాసాగర్, శ్రీనివాస్, శ్రీమహాలక్ష్మి, పలివెల రవికుమార్, రఫి పాల్గొన్నారు.

తాగునీటిపై అవగాహన

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 6: ప్రజలకు శుద్ధమైన తాగునీటిని సరఫరా చేయడం ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చని మండల ప్రత్యేక అధికారి డా.ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా పంచాయతీల్లో తాటినీటిని క్లోరినేషన్ టెస్ట్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీవో ప్రసాదరావు, డీఈవో సలీమ్, కార్యదర్శి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పచ్చందాలతో తీర్చిదిద్దాలి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 6: గ్రామాలను పరిశుభ్రతతో పాటు పచ్చందాలతో తీర్చిదిద్దాలని కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి రమణ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దిరెడ్డిగూడెంలోని పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఇంటింటికి ఇంకుడు గుంతలను నిర్మించాలని, గ్రామాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ సైన్స్ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, ఆగస్టు 6: కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రామగుండం ఏరియాలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీలో సింగరేణి సంస్థకు ప్రత్యేకించి 5 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. నీట్ పరీక్ష ర్యాంకు కార్డును జతపరిచి ఈ నెల 10వ తేదీ లోపు సంబంధిత గని కార్యాలయంలో అందజేయాలన్నారు.

చోరీ నిందితుల అరెస్టు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 : ట్రాప్ చేసి ఓ వ్యక్తి నుంచి బంగారు గొలుసు లాక్కోవడంతోపాటు చిన్నచిన్న చోరీలకు పాల్పడుతున్న ముఠా ఎట్టకేలకు పోలీసులకు చిక్కింది. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆ వివరాలు వెల్లడించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై సిబ్బందితో కలిసి రేగళ్ల రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్‌పై నాగేంద్రబాబు అలియాస్ మల్లన్న, పడిగ బేబి అలియాస్ సాయిశ్రీ అనుమానాస్పదంగా వస్తూ పోలీసులకు చిక్కారు. వీరిద్దరు వారి స్నేహితులు ఇర్ఫాన్